విశాలాంధ్ర కృష్ణా జిల్లా

నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా...

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థ సర్కిల్-2లో నిబంధనలు ఉల్లంఘించిన పలువురిపై నేరం రుజువు కావటంతో కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి వీ.విజయ్ కుమార్ రెడ్డి రూ.11వేల 40 అపరాధ రుసుం విధిస్తూ తీర్పు వెల్లడించారు. ప్రతి వారం జరిగే మొబైల్ కోర్టులో భాగంగా మంగళవారం సర్కిల్-2 కార్యాలయంలో మొబైల్ కోర్టును నిర్వహించారు. సర్కిల్-2 శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన 23 మందిపై కేసులు నమోదు చేసి వారిని న్యాయమూర్తి ముందు హాజరుపర్చారు. వీటిలో ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించటం, రోడ్లుపై విచ్చలవిడిగా పశువులను వదలటం, రోడ్లపై చెత్త వేసే వారిపై సంబంధిత అధికారులు కేసులు నమోదు చేశారు. ఆయా కేసులను విచారించిన న్యాయమూర్తి నిందితులపై నేరం రుజువు కావటంతో వారికి రూ.11,040 జరిమానాను విధించారు. మరొకసారి నిబంధనలకు విరుద్ధంగా వ్యవరిస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం న్యాయమూర్తి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్-2, హెల్త్ ఆఫీసర్లు, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు, శానిటరీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

'ఏపీకి దరిద్రం పట్టి నేటికి నాలుగేళ్లు'

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్థానిక గొడుగు పేట సబ్ స్టేషన్ ముందు మంగళవారం రాష్ట్రంలో పెరిగిన కరెంటు కోతలు, విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టిడిపి నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చి, ఏపీకి దరిద్రం పట్టి నేటికి 4 ఏళ్లు, విద్యుత్ చార్జీలు పెరగవని ప్రమాణస్వీకార సమయంలో జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు, 4 ఏళ్లలో 7 సార్లు చార్జీలు పెంచి రూ.57 వేల కోట్లు భారం వేశారు. ఎప్పుడూ లేని విధంగా ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజలపై భారం వేశారు, టీఓడీ పేరుతో ప్రతీ నెలా చార్జీలు పెంచుకునేలా డిస్కమ్‌లకు అనుమతి, ఏకపక్షంగా చార్జీలు పెంచుకునేలా డిస్కమ్‌లకు అనుమతులు అనుమతులు ఇచ్చారని తెలిపారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కళ్ళు తెరిచి కోతలేని కరెంటు ఇవ్వాలి, విద్యుత్ కొనుగోల్ల అవినీతిపైన, ఒప్పందాల పైన విచారణ విచారణ జరిపించాలి, పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణమే ఉపసంహరించుకోవాలి, మోటార్లకు పెడుతున్న మీటర్లను వెంటనే నిలిపివేయాలి అని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గోపు సత్యనారాయణ, ఇలియాస్ పాషా, పిప్పళ్ళ కాంతారావు, పంచ పర్వాల కాశీ విశ్వనాథ్, కట్టా అంజిబాబు, రాజులపాటి నాగబాబు, అక్కు మహంతి రాజా, లంకే శేషగిరిరావు, మరకాన్ని పరబ్రహ్మం, సమతా కీర్తి అన్నమానంద్ దుద్దకుంట సుధాకర్, పివి ఫణి కుమార్, లోగిశెట్టి స్వామి, లంకి శెట్టి నీరజ, ఆళ్ళ మాధవ , తిరుమణి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డలో....

సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలంటూ టి.డి.పి నేతలు నిరసన తెలియజేశారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మంగళవారం రాష్ట్రంలో సక్రమంగా విద్యుత్ సరఫరా చేయలేని ప్రభుత్వం నేడు సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడం లేదని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. అవనిగడ్డ సబ్ స్టేషన్ ఎదుట టి.డి.పి నేతలు నిరసన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ జిల్లా నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, మాచవరపు ఆదినారాయణ, కర్రా సుధాకర్, విశ్వనాధుని మురళి, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, బి సి నాయకులు మేగావత్తు గోపి, చెన్ను గాంధీ, మొగల్ మోరాద్, షేక్ బాబావలి, బండె రాఘవ, దాసినేని శ్రీనివాసరావు, పులిగడ్డ నాంచారయ్య, రెపల్లె అంకినీడు, పుల్లగోరు రాజేంద్రరరావు, తండు గంగాధర్ లతో పాటు పెద్ద ఎత్తున ఆ పార్టీ నేతలు పాల్గోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

పెదపారుపూడిలో...

పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని కోరుతూ మండలంలోని వెంట్రప్రగడ విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు మండల టిడిపి అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు నిరసన తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆ పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ గత నాలుగేళ్లలో పేదలపై వైసిపి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి మోయలేని భారం మోపుతూ వినియోగదారుల నడ్డి విరుస్తుందని ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో లీగల్ విభాగం మండల అధ్యక్షులు గౌరిపర్తి రవికుమార్, మండల తెలుగు యువత అధ్యక్షులు కూచిపూడి నాగా ఆదిత్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కూచిపూడి సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏకొండూరులో...

అప్రకటిత విద్యుత్ కోతలపై టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు మంగళవారం కంభంపాడు 132 కెవి విద్యుత్ కేంద్రం వద్ద ఏ కొండూరు మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు గద్ది కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు రైతులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక పత్రిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అప్రకటిత విద్యుత్ కోతల కోతలతో కంటిమీద కునుకు లేకుండా చేస్తుందని రైతులకు ఇవ్వవలసిన విద్యుత్తును కూడా విడతల వారీగా ఇస్తున్నారని మూడు రోజులుగా కంభంపాడు పరిసర ప్రాంతాల్లో త్రీఫేస్ కరెంట్ అసలు ఉండడం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి వాసం మునియా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వనపర్ల దేవిడ్ రాజు ఏ కొండూరు మాజీ సర్పంచ్ బలుమూరి నాగ పద్మ ఏలియా బాబు గొర్ల రమేష్ రెడ్డి సాదం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అప్రకటిత కరెంటు కోతలు, అడ్డగోలు బిల్లుల మోతలు ఆపాలి : సౌమ్య

విశాలాంధ్ర-నందిగామ రూరల్ : అప్రకటిత కరెంట్ కోతలు, అడ్డగోలు బిల్లుల మోతలు ఆపాలని స్థానిక నాయ కులతో కలిసి మండల పరిధిలోని చందా పురం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే తంగి రాల సౌమ్య మంగళవారం ఉదయం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. జగన్ రెడ్డి ప్రభుత్వం లో విపరీతంగా విద్యుత్ ఛార్జీలు పెంచడం విద్యుత్ కోతలు విధిస్తు న్నారని, 48 డిగ్రీల ఉష్ణోగ్రత నమో దవుతున్న క్రమంలో ఉక్కపోతకు నియోజకవర్గ ప్రజలు కరెంటు కోతలతో ఇబ్బంది పడుతున్నారని గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ చార్జీలు పెంచడం గాని విద్యుత్ కోతలు లేవని స్పష్టం చేశారు.

బహిరంగ ప్రకటన

నాక్షయింటు అయిన కృష్ణాజిల్లా, పెదపారుపూడి(మం), మోపర్రు గ్రామ కాపురస్తురాలు దంతం సరోజినీరావు గారి భార్య మరియమ్మ గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజే యునది ఏమనగా, నాక్షయింటు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది.05-05-2022న విక్రయ దస్తావేజు నెం.3713/2022 యస్.ఆర్.ఓ. గుడివాడ ద్వారా విక్రయం పొంది సర్వహక్కులతో అనుభవించుచున్న ఆస్తిని తనఖాగా వుంచి ఋణంకొరకు చోళ మండలం ఇన్వెస్ట్‌మెంట్ &ఫైనాన్స్ కంపెనీ లి.(CIFCL) గుడివాడ బ్రాంచ్ వారిని సంప్రదించియున్నారు. అట్టి ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు 2965/1968 ది.02-09-1968న యస్.ఆర్.ఓ. గుడివాడలో రిజిష్టరు కాబడిన దస్తావేజు పోయినదని, దొరికిన వారు తెచ్చి ఇవ్వగలరని, అట్టి ఆస్తిపై నాక్షయింటు లోనునిమిత్తం చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లి.(CIFCL) గుడివాడ బ్రాంచ్‌వారిని ఋణంకొరకు సంప్రదించి యున్నం దున షెడ్యూలు ఆస్తిపైగాని పోయిన దస్తావేజుపై గాని మరియు పొందు ఋణముపై గాని ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 7రోజుల లోపు వ్రాతపూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియ జేయవలెనని, గడువులోపల ఎటువంటి క్లయిములు తెలియజే యనిచో నిష్పేచి ఆస్తిగా భావించబడును మరియు గడువు అనంతరము వచ్చుఆక్షే పణలు,వగైరాలు నాక్షయింటు హక్కులను బైండు చేయజాలవు.

షెడ్యూలు:కృష్ణా డి॥, గుడివాడ సబ్.డి॥, మోపర్రుగ్రామ రీ-సరే నెం.288/1ఎలో డోర్.నెం.2-41 సమీపమున చ.గ.72.6లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు. తూర్పు: నా తాలూకు (దేవరపల్లి వెంకటేశ్వరరావు) ఆస్తి అ.19లు, దక్షిణం:దేవరపల్లి జాన్ సుందరరావుగారి స్థలము ఇల్లు, అ.34-5లు, పడమర: పంచాయితీ రోడ్డు, అ.19రు, ఉత్తరం: వన్నేరుకట్ట అ.34-5లు.

సాంబేలు ఆంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, డోర్.నెం.54-15-13, మధు టవర్స్, ఫ్లాట్ నెం.ఎఫ్.ఎఫ్.2, భారతీ నగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ-8. సెల్: 9949533987
విజయవాడ, తేది: 23-05-2023

ఇంటిపన్ను చెల్లించనివారిపై చర్యలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మూడు సంవత్సరాలుగా విస్సన్నపేట పంచాయతీలో ఇంటి పన్ను చెల్లించనివారిపై చర్యలు తీసుకునేందుకు అధికారులు సమాయత్తమయ్యారు. గ్రామంలో మొత్తం 40 మంది గృహ వినియో గదారుల నుంచి సుమారు రూ.8 లక్షల వరకు ఇంటి పన్ను బకాయిలు ఉన్నాయని పంచా యతీ కార్య నిర్వహణాధికారి బీఎస్ఎస్. శ్రీనివాస్ తెలిపారు. వీరిపై కోర్టులో కేసులు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన వివరించారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లాలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను, అత్యుత్తమ పనితీరు కనబరిచిన వలంటీర్లను సన్మానించే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులు ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ అపరాజిత సింగ్ , డి ఆర్ వో యం వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటన, జగనన్న ఆణిముత్యాలు, వాలంటీర్లకు వందనం, మిషన్ లైఫ్, గృహ నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాన్ని కింది స్థాయి నుండి పై స్థాయి వరకు అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరూ కూడా ఎంతో అంకితభావంతో కృషిచేసి ఎలాంటి ఫిర్యాదులు లేకుండా విజయవంతం చేశారని, అందులకు అందరిని అభినందిస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం కింద పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఈనెల 25వ తేదీన నియోజకవర్గ స్థాయిలో, ఈనెల 27వ తేదీన జిల్లా స్థాయిలో సన్మానించడానికి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. అలాగే వాలంటీర్లకు వందనం కార్యక్రమం కింద అత్యుత్తమ పనితీరు కనపరచిన వాలంటీర్లను కూడా సత్కరించేందుకు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మిషన్ లైఫ్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలన్నారు. పర్యావరణాన్ని పెంపొందించే దిశగా వ్యాసరచన, చిత్రలేఖనం వంటి పలు పోటీలను నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. ఈ వారం అంతా గృహ నిర్మాణ వారోత్సవాలుగా పరిగణించాలని ఇందుకోసం అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను భాగస్వాములు చేస్తామన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు తదితర క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగుల నిరాహార దీక్ష

విశాలాంధ్ర-కూచిపూడి : దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృష్ణా జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మరియు ఘంటసాల యూనిట్ పాలకమండలి సభ్యులు మంగళవారం మొవ్వ తాసిల్దార్ కార్యాలయం వద్ద ఒకరోజు నిరాహార దీక్ష నిర్వహించారు. ఉద్యోగుల సంఘం అధిష్టాన వర్గం పిలుపుమేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏపీజీఇఎ కృష్ణాజిల్లా అధ్యక్షుడు పి. రాము, మొవ్వ యూనిట్ (మొవ్వ మరియు ఘంటసాల) అధ్యక్షులు కంచర్ల శివప్రసాద్, కృష్ణాజిల్లా యూనిట్ ఉపాధ్యక్షులు జి శ్రీనివాసరావు, జిల్లా యూనియన్ ఉపాధ్యక్షులు బి.సురేష్ బాబు నాయక్, కృష్ణాజిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీఎండి సలీం, మొవ్వ యూనిట్ అసోసియేట్స్ ప్రెసిడెంట్ కేపీ నెహ్రూ, మూవీ యూనిట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌతమ్ సురేష్ కృష్ణ మొవ్వ యూనిట్ ఉపాధ్యక్షులు కే మురళీకృష్ణ, చిందా శ్రీనివాసరాజు, జెవి ఈ సందర్భంగా తమ డిమాండ్ల నినాదాలు చేశారు..

సూరసాని-పల్లె రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం మంత్రిపాలెం శివారు సూరసానిపల్లె రహదారి అభివృద్ధి పనులకు మంగళవారం ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ శంకుస్థాపన, భూమి పూజ చేసి ప్రారంభించారు. నిడుమాలు లాకు ఆర్ అండ్.బిరహదారి నుంచి సూరసానిపల్లి వరకు1.6 కిలోమీటర్ల రహదారిని తారు రోడ్డుగా అభివృద్ధి పరచడానికి ప్రొక్లైన్.తో పికింగ్.పనులు మొదలుపెట్టారు, పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు అనిల్ కుమార్ అభ్యర్ధన మేరకు సీఎం డిఎఫ్ (ముఖ్యమంత్రి అభివృద్ధి నిధులు) నుంచి రూ.70 లక్షలు, మండల పరిషత్ నుంచి?.5 లక్షలు కలిపి?.75 లక్షలతో ఈ రహదారిని అభివృద్ధి చేయనున్నారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో సర్పంచ్ పంది కృష్ణ, ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, ఎంపీటీసీ కాకుమానుశ్రీలక్ష్మి, తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, పి. ఆర్. డి.ఈ. టి శ్రీనివాసరావు, ఏఈ బి రామారావు, హౌసింగ్ ఏఈ వి భాస్కరరావు, పంచాయతీ ఇంచార్జి గ్రేడ్ వన్ కార్యదర్శి ఎం.ఎస్.ఎస్. మూర్తి, సచివాల ఇంజనీరింగ్ అసిస్టెంట్ జీవన్, పంచాయతీ పాలకమండలి, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

వలంటీర్లకు అవార్డులు

విశాలాంధ్ర-కోడూరు : వలంటీర్ల సేవలతో ప్రజాప్రతినిధులు ప్రజల వద్దకు వెళ్ళగలుగుతున్నారు, వలంటీర్ల సేవలు ఆదర్శనీయం అని, కోడూరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వలంటీరిలా పురస్కారాల కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాలొన్న అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. అలాగే ఉత్తమ సేవలు కనపరిచిన వారికి వృత్తి పట్ల అంకితభవన కలిగిన వలంటీర్లకు బహూమతులు ప్రతి సంత్సరం అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కడవకొల్లు నరసింహరావు, యాదిరెడ్డి సత్యనారాయణ,కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు,వెన్నా షైని, బడే గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

గంటల వ్యవధిలో ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మచిలీపట్నం : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మరోసారి తన విశాల హృదయం రుజువు చేసుకున్నారు. సోమవారం కృష్ణాజిల్లా మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన అనంతరం తిరుగు ప్రయాణంలో మచిలీపట్నం 34వ డివిజన్ వల్రిగూడెంకు చెందిన గోపాల నాగవెంకట చంద్రబాబుకు కొద్దికాలం క్రితం వీపు వెనక ఒక పెద్ద క్యాన్సర్ కణితి వచ్చింది, దీంతో శస్త్రచికిత్స చేయడంతో పాటు పాడైపోయిన ఒక కిడ్నీని వైద్యులు తొలగించారు. దాదాపు మరణపు అంచుల వరకు వెళ్లి తిరిగి వచ్చిన నాగ వెంకట చంద్రబాబు అనారోగ్య పరిస్థితితో పాటు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నానని, తన కుటుంబాన్ని ఆదుకోవాలని, వైద్య చికిత్సకు సాయం చేయాలని అర్థిస్తూ తన వద్దకు వచ్చిన అతడి దీనస్థితి చూసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చలించిపోయారు. బాధితుడు ఇచ్చిన అర్జీని, వైద్య చికిత్స తాలూకా పత్రాలు చదివి సీఎం స్పందిస్తూ రూ.2 లక్షల ఆర్థిక సాయం తక్షణమే బాధితునికి అందచేయాలని వెంటనే కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబుకు సీఎం ఆదేశించారు. దీంతో మంగళవారం ఉదయం కలెక్టరేట్ చాంబర్లో బాధితునికు రూ.2 లక్షల ఆర్థిక సాయం చెక్కు రూపంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపాల నాగవెంకట చంద్రబాబు మాట్లాడుతూ, అన్నా భయపడకు.. నీకు నేనున్నాను అంటూ గంటల వ్యవధిలో ఆర్థిక సాయం చేయడం ఎంతో ఆశ్చర్యంగా ఉందని చెబుతూ, ముఖ్యమంత్రి చేసిన ఈ మేలు తాను ఎన్నటికీ మరువనని నాగ వెంకట చంద్రబాబు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చెక్ పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పి.రాజాబాబు, మాజీ మంత్రి మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య(నాని), పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, 34వ డివిజన్ ఇంచార్జ్ బడే భాను, గోపిశెట్టి సతీష్, తిరుమలేశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'చదవటం మాకిష్టం'లో విద్యార్థులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ తృతీయ శ్రేణి శాఖా గ్రంధాలయంలో కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మంగళవారం"చదవటం మాకెంతో ఇష్టం"కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని సమ్మర్ వర్క్ బుక్ (జనరల్ నాలెడ్జ్) కు సంబంధించిన పుస్తకాలను చదువుకున్నారు. అలాగే ప్రముఖ కవులు రచించిన నీతి సూత్రాల కథలను సైతం చదివి వాటిలోని ముఖ్యాంశాలను ఒకరికొకరు వివరించుకున్నారు. అనంతరం క్యారమ్స్,చెస్, తదితర క్రీడాంశాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలను గ్రంథాలయ అధికారిణి తూములూరి కృష్ణకుమారి నిర్వహించారు.

పేదరిక నిర్మూలనే మా పార్టీ సిద్ధాంతం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బహుజనులకు రాజ్యాధికారం,కుల నిర్మూలన,పేదరిక నిర్మూలన వంటివి మా పార్టీ సిద్ధాంతం వాటికి అనుగుణంగా చూస్తే మా భావాలకి, మా ఐడియాలజీకి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చాలా దగ్గరగా ఉందని రాబోవు ఎన్నికల్లో తమ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని నవ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఊదరగొండి చంద్రమౌళి అన్నారు. మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ ఏదైనా కావచ్చు అది ప్రతిపక్షం,పాలక పక్షం మరోక రాజకీయ పార్టీ కావచ్చు రాష్ట్రంలో పేదరిక నిర్మూలన జరగాలి ,బహుజనులకు రాజ్యాధికారం అనేవి ప్రధానమైనవి వాటిని అమలు చేస్తున్న ఏ పార్టీ వాళ్లయినా తాము పూర్తి మద్దతు తెలుపుతామన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్,టీడిపి ఈ విధంగా పేదలను ఆదుకున్నటువంటి దాఖలాలు లేవన్నారు.చిన్న వయస్కులు అయిన జగన్ మోహన్ రెడ్డి పేదలకు ఏం చేస్తే న్యాయం జరుగుతుందని, పేదరిక నిర్మూలన ఎలా చేస్తే బాగుంటుందో అనే ఉద్దేశంతో నిత్యం వారి సంక్షేమానికి పాటుపడుతున్నారన్నారు. అలాగే రాష్ట్రంలో నిరుపేదలకు,అగ్రకులాలలోని పేదలకు, రెండు లక్షల కోట్లకు పైగా ప్రభుత్వం ధనాన్ని నేరుగా లబ్ధిదారులు ఖాతాలోకి జమ చేసి అవినీతి రహిత పారదర్శక పాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి రాకుండా టిడిపి, జనసేన, ప్రయత్నాలు చేస్తున్నాయని, వారి ప్రయత్నాలు వమ్ము కాకతప్పదన్నారు. అందుకోసం తాము వైసిపి ఓట్లు చీలనివ్వం అందుకోసం తాము కుడా రాష్ట్రంలో మెజార్టీ వర్గాలైన ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీలకు అవగాహన కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ బెజవాడ రామారావు పాల్గొన్నారు.

పృధ్వి మృతిపై ఎమ్మెల్యే కైలే విచారం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని పాములపాడు శివారు దూలవానిగూడెంలో సోమవారం సాయంత్రం విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన చిగురుపాటి పృధ్వి (26)విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మంగళవారం ఆ మృతదేహాన్ని సందర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైసిపి సీనియర్ నాయకులు గోళ్ళ సోమేశ్వరరావు, గ్రామ సర్పంచ్ ప్రత్తిపాటి హర్షవర్ధన్ రావు, చిగురుపాటి శ్రీధర్, నామ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించరా?

అధికారుల తీరుపై ఎంపీపీ ఆగ్రహం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: అధికారులు అభివృద్ధికి సహకరించటంలేదని, బాధ్యతాయుతమైన మండలపరిషత్తు సమావేశాలకు సైతం గైర్హాజరవ్వటం దురదృష్టకరమని పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఎంపీపీ పి.మెర్సీ వనజాక్షి అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తొలుత ఎంపీపీ మెర్సీ వనజాక్షి మాట్లాడుతూ, బాధ్యతగా వ్యవహరించాల్సిన 12 శాఖల అధికారులు సమావేశానికి గైర్హాజరవ్వటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించానని పనితీరుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. మండలపరిషత్తు కోఆప్షన్ సభ్యుడు షేక్ జాఫర్‌బాబా మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు ప్రభుత్వం పంపిణీ చేసిన సిమెంటు పాడైన విషయమై ఎటువంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించగా, ఇది కేటాయించిన నిర్మాణదారుల నుంచి రికవరీ చేస్తామని పంచాయతీరాజ్ ఏఈ దేవసహాయం సమాధానమిచ్చారు. చనిపోయినవారి పేర్లు రేషన్‌కార్డుల్లో తొలగించకపోవటం వల్ల పలువురు లబ్ధిదారులు పింఛను అర్హత కోల్పోతున్నట్లు కొండపర్వ సర్పంచి రమేష్‌బాబు, ఓటర్ల జాబితా క్రమబద్ధీకరణ గురించి గద్దల మల్లయ్య అధికారుల దృష్టికి తేగా, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహశీల్దారు కె.లక్ష్మి సమాధానమిచ్చారు. చంద్రుపట్ల మండలపరిషత్తు ప్రాదేశికంలో మూడు పంచాయతీలు ఉన్నాయని, మారేమండ పంచాయతీని తొలగించాలని చంద్రుపట్ల తండా సర్పంచి ధరావత్తు బోడి కోరారు. గృహనిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, ఉపాధిహామీ పథకంలో ఉపయోగకరమైన పనులు చేపట్టాలని సభ్యులు మల్లయ్య, తిరుపతిరావు అధికారులను డిమాండ్ చేశారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, డీసీసీబీ సభ్యురాలు భూక్యా రాణి, నరేగా ఏపీఎం అనూరాధ, వెలుగు ఏపీఎం జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశమా...?..సభా...?

విస్సన్నపేట మండలపరిషత్తు సర్వసభ్య సమావేశంలో వింత పోకడ నెలకొంది. ఎంపీపీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ప్రాదేశిక సభ్యులుగా ఎన్నికైనవారు, పంచాయతీ సర్పంచులు, పీఏసీఎస్ చైర్మన్లు, జడ్పీటీసీ సభ్యుడు, ఎమ్మెల్యే, ఎంపీ, ఇతర జిల్లాస్థాయి ప్రజాప్రతినిధులు, అన్నిశాఖల అధికారులు మాత్రమే పాల్గొనేందుకు అర్హత ఉంది. విస్సన్నపేటలో మంగళవారం జరిగిన మండలపరిషత్తు సర్వసభ్య సమావేశానికి సుమారు సగం శాఖల అధికారులు గైర్హాజరు కాగా, అసలు సభ్యులుగా అర్హత లేని పలువురు సమావేశం జరిగే సమయంలో వచ్చి కూర్చున్నారు. సమావేశం నిర్వహించే అధికారులు, అధ్యక్షత వహించే ప్రజాప్రతినిధులు సైతం సమావేశానికి గైర్హాజరైన పలు శాఖల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు మినహా, అర్హత లేనివారు సమావేశంలో ఎలా కూర్చున్నారనే విషయాన్ని పరిగణనలోకి తీసుకోకపోవటం విశేషం.

ప్రజలను మభ్య పెట్టేందుకే పోర్టుకు శంకుస్థాపన

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఎన్నికల ముందు పోర్టుకు శంకుస్థాపన చేసి లబ్ధి పొందాలని ఈ వైసీపీ ప్రభుత్వం చూస్తుందని మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ అన్నారు.చిత్తశుద్ధిలేదని ప్రజలు వైఎస్ఆర్ పార్టీని ప్రజలు విశ్వసించడం లేదని,అమలు కాని వాగ్దానాలు చేయుట విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. మంగళవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యతో ప్రజలు అవస్థలు పడుతున్నారని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారని పూర్తిస్థాయిలో వైద్యులను నియమించి పేద ప్రజల ప్రాణాలు కాపాడాలని, గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, రోడ్ల నిర్మాణం పట్ల దృష్టి సారించాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గడ్డం రాజు, గల్లా తిమోతి, వంపు గడవల చౌదరి, మహమ్మద్ సమీర్,దాదా, పినిశెట్టి వేణు,చిట్టూరి శివ ప్రసాద్, త్రిపురారి తరుణ్, ఈవన మణిబాబు, దేవర వీరబాబు, లంకె శ్రీనివాస్, ఉడుముల బుజ్జి, కొండా మేస్త్రి ,తోట భాస్కర్, శాయనశివ, బీరం సుదర్శన్, తోట రాజేష్, రామ్ జ్యోతి, గరికపాటి వెంకట్రావు, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్ పోర్ట్ కారిడార్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఎయిర్ పోర్ట్ కారిడార్ నిర్మాణ పనులు సత్వరమే పూర్తి చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి వెంట చేపడుతున్న గన్నవరం ఎయిర్ పోర్ట్ కారిడార్ పనులను కమిషనర్ మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కారిడార్ నిర్మాణ పనుల నాణ్యత విషయంలో ఏవిధమైన రాజీ లేకుండా ఎప్పటికప్పుడు వాటి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు నిర్వహించాలన్నారు. పనుల నాణ్యతను స్వయంగా పరిశీలించిన అనంతమే బిల్లు చెల్లించటం జరుగుతుందని తెలిపారు. అనంతరం రామవరప్పాడు రింగు, ప్రసాదంపాడు వద్ద జరుగుతున్న టైల్స్ పనులను పరిశీలించి వాటి మధ్య ఖాళీలు లేకుండా వేయటంతో పాటు కర్బ్ వాల్‌కు ర్యాంప్‌కు మధ్య ఖాళీలు లేకుండా పూర్తిచేయాలని అధికారులను అదేశించినారు. కారిడార్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకరరావు, ఎస్ఇ.నరసింహమూర్తి, ఈఈ ఏఎస్ఎన్ ప్రసాద్, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ఎన్టీఆర్ జిల్లా

కళాకారులకు ప్రోత్సాహం

కళాకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలు, కళారూపాలకు జీవం పోసి భావితరాలకు వాటిని అందిస్తున్న పేద కళాకారులను ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సహిస్తుందని, కళాకారుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని కళాకారులకు మంజూరైన గుర్తింపు కార్డులను మంగళవారం కలెక్టర్ స్థానిక కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. పేదరికంలో ఉండి అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నప్పటికి కళపై ఉన్న మక్కువతో కళా ప్రదర్శనలను కొనసాగిస్తూ సంస్కృతి, సాంప్రదాయాలకు జీవం పోస్తున్న కళాకారులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 58 ఏళ్ళు నిండిన నిరుపేదలైన కళాకారులకు నెలకు రూ.3 వేలు పెన్షన్ మంజూరు చేస్తుందన్నారు. అర్హులైన కళాకారులకు పెన్షన్ మంజూరు చేసేలా సాంస్కృతిక శాఖకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 200 మంది వృద్ధ కళాకారులకు పెన్షన్లను మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసంబందాల అధికారి ఎస్వీ.మోహన్‌రావు, ఆడియో విజువల్ సూపర్‌వైజర్ ఎ.సాయిబాబా, కళాకారుల సంఘాల ప్రతినిధులు, కళాకారులు పాల్గొన్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు రామిశెట్టి

విశాలాంధ్ర-గంపలగూడెం : ఊటుకూరు గ్రామ సర్పంచిగా 35 సంవత్సరాలు ఏకధాటిగా పరిపాలించిన వ్యక్తి, ఆదర్శ కమ్యూనిస్టు రామిశెట్టి వేణుగోపాలరావు అని ఆయన సేవలు మరువలేనివని సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా అన్నారు. మండలంలోని ఊటుకూరు గ్రామంలో మంగళవారం సీపీఐ కార్యాలయం భూపేష్ గుప్తా భవనంలో జరిగిన వేణుగోపాల్‌రావు 18వ వర్ధంతి సభలో ఆయన ప్రసంగించారు. గ్రామ పంచాయతీలకు ఎటువంటి ప్రభుత్వ నిధులు లేని రోజుల్లోనే ప్రజలను భాగస్వామ్యం చేసి గ్రామంలో పశువుల ఆసుపత్రి, ప్రభుత్వ ఆసుపత్రి, గ్రంథాలయం, తాగునీరు, సాగునీరు కోసం తీవ్రంగా కృషి చేశారని కొనియాడారు. అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ఊటుకూరు గ్రామాన్ని జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా రెండుసార్లు ఎంపిక చేసి అవార్డులు ఇచ్చిందని అన్నారు. ఆయన సేవలు ప్రజలు మరువలేనివని కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాగూల్‌మీరా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి మాధవరావు, రామిశెట్టి జయరాజు, సిద్ది వైకుంఠరావు, రామిశెట్టి సరస్వతి, బొమ్మన అనంత రాములు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ : వైసీపీ ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. పీడబ్ల్యూడీ గ్రౌండ్ పక్కన గల పాత రైతు బజార్ ఎదురుగా ఉన్న విద్యుత్ సౌదా (కరెంట్ ఆఫీసు) ఎదుట మంగళవారం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు నేతృత్వంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. అనంతరం డీఈకి డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని టీడీపీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ విద్యుత్ చార్జీల బాదుడు - కరెంటు కోతలు - జగన్ రెడ్డి కమిషన్ల దోపిడీ, జగన్ రెడ్డి లూటీ అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై రూ.57,188 కోట్ల భారాలు మోపారని ఆరోపించారు. క్విడ్ ప్రోకోలకు ప్రభుత్వ విద్యుత్ సంస్థల్లో వాటి సామర్థ్యం మేరకు ఎందుకు విద్యుత్ ఉత్పత్తి చేయడం లేదు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, నగర పాలక సంస్థ ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి, కార్పొరేటర్ చెన్నగిరి రామ్మోహన్, దెందుకూరి మురళీకృష్ణంరాజు, గద్దం రాజు, బెజవాడ తిరుపతి గౌడ్,మరక శ్రీను, లూర్దు రాజు,డోల జనార్దన్, మోత్రపు బెనర్జీ, చింతా దుర్గారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

మహిళ మెడలో తాడు చోరీ

విశాలాంధ్ర-కంచికచర్ల: పట్టణంలో గొట్టు ముక్కల రోడ్డులో దారిలో నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలో బంగారు తాడు లాక్కుని గుర్తుతెలియని వ్యక్తులు పరారయ్యారు. పోలీసుల సమాచారం ప్రకారం పట్టణంలోని వసంత కాలనీకి చెందిన సీత తన మనవడితో మంగళవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో వసంత కాలనీ నుండి కంకర బొందల రోడ్డు పక్కన ఉన్న రోడ్డులో నడుచుకుంటూ వెళ్తుండగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి మెడలోని గొలుసును లాక్కొని వెళుతుండగా ఆమె కింద పడిపోయారు. లేచి పరిగెత్తి బండి ఆచూకీ తెలియలేదు. ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా సీఐ నాగేంద్ర కుమార్ ఎస్సై సుబ్రమణ్యం ఆధ్వర్యంలో సంఘటన జరిగిన స్థలం దగ్గరలోని సీసీ కెమెరాలు పరిశీలించారు. బైక్‌పై వచ్చినవారు ముఖానికి మాస్క్ ధరించి ఉన్నట్లు ఆ బండికి నెంబర్ ప్లేటు లేనట్లుగా గుర్తించారు. కేసు నమోదు చేసి దీనిపై విచారణ చేస్తున్నామని తెలిపారు.

గాంధీజీ కలలు జగన్‌తో సాధ్యం : ఎమ్మెల్యే రక్షణనిధి

విశాలాంధ్ర-ఏ కొండూరు : ఏపీ ప్రభుత్వం గ్రామ సచివాలయం వాలంటరీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చి దీని ద్వారా ప్రభుత్వ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయవచ్చనే మంచి ఆలోచనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వలంటరీ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారని ఎమ్మెల్యే కే రక్షణనిధి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన వలంటీర్‌కు వందనం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యమైందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ రోజున గ్రామాలలో పట్టణాలలో వలంటరీ సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించడంలో వలంటరీ వ్యవస్థ ఎంతో కీలకంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో పట్టణాల్లో వలంటీర్లు చేస్తున్న సేవలకు గుర్తుగా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సేవా వజ్ర సేవా రత్న సేవా మిత్రా వంటి నగదు పారితోషకాన్ని వలంటీర్‌లకు అందజేస్తున్నారని, అలానే మన మండలంలో కూడా వివిధ మండలాల్లో పనిచేస్తున్న 314 మంది వలింటర్లలకు సేవా మిత్ర రూ.10 వేలు చొప్పున 290 మందికి అక్షరాల 2 లక్షల 90 చెక్కుల రూపంలో ఇచ్చారని అన్నారు. సేవారత్న బిరుదులు అందుకున్న ఐదుగురు వలంటరీలకు రూ.20,000 చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి చెన్నారావు, జెడ్పీటీసీ భూక్య గనియ, వైస్ ఎంపీపీ గుంటక శివారెడ్డి, సతీష్ కోట పుల్లారావు వివిధ గ్రామాలకు చెందిన వలంటీర్లు సచివాలయ ఉద్యోగులు సర్పంచులు ఎంపీటీసీలు పిఏసిఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

యూపీఎస్సీ-2022 ఫలితాల్లో తక్షశిల ఐఏఎస్ అకాడమీ విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ : యూపీఎస్సీ-2022 ఫలితాల్లో తక్షశిల ఐఏఎస్ అకాడమీ విద్యార్థులు సత్తా చాటారు. తక్షశిల ఐఏఎస్ అకాడమీలో శిక్షణ తీసుకున్న వారిలో ఉమా హారతి ఎన్ ఆలిండియా స్థాయిలో మూడో స్థానం సంపాధించారు. శాఖమూరి శ్రీ సాయి అర్షిత్ 40 వ ర్యాంకు, ఆవుల సాయి కృష్ణ 94 ర్యాంకు, నిధిపై 110 ర్యాంకు, కసిరాజు పావన సాయి సాహిత్య 234 ర్యాంకు, రిత్విక్ సాయి కొట్టే 558 వ ర్యాంకు, దీప్తి చౌహాన్ 630 వ ర్యాంకు, అక్షయ్ దీపక్ 759 వ ర్యాంకు సంపాదించారు. ఆలిండియా స్థాయిలో ర్యాంకులు సాధించిన వీరి తక్షశిల ఐఏఎస్ అకాడమీ ఎండీ శుభాకాంక్షలు తెలిపారు. తమ అకాడమీ నుంచి శిక్షణ తీసుకుని మెరుగైన ర్యాంకులు సొంతం చేసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ ఎంఏ, బీఏ పేరుతో డిగ్రీ,పీజీ చదివే విద్యార్థులకు పాఠ్యాంశాలు సివిల్స్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. చాటారు. తక్షశిల ఐఏఎస్ అకాడమీలో శిక్షణ తీసుకున్న వారిలో ఉమాహారతి ఎన్ ఆలిండియా స్థాయిలో మూడో స్థానం సంపాదించారు. ఆలిండియా స్థాయిలో ర్యాంకులు సాధించిన వీరి తక్షశిల ఐఏఎస్ అకాడమీ ఎండీ శుభాకాంక్షలు తెలిపారు. తమ అకాడమీ నుంచి శిక్షణ తీసుకుని మెరుగైన ర్యాంకులు సొంతం చేసుకోవడం పై హర్షం వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ ఎంఏ, బీఏ పేరుతో డిగ్రీ,పీజీ చదివే విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు సివిల్స్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

చాట్ల లక్ష్మయ్యకు బీఎస్పీ నాయకులు ప్రభుదాసు నివాళి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : గ్రామ కమ్యూనిస్ట్ పార్టీ కార్యదర్శి, జగ్గయ్యపేట నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు కామ్రేడ్ చాట్ల లక్ష్మయ్య గుండె నొప్పితో మృతి చెందడం చాలా బాధాకరమని, మంచితనానికి మారుపేరు చాట్ల లక్ష్మయ్య అన్ని బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గయ్యపేట నియోజకవర్గం అధ్యక్షులు కొదమల ప్రభుదాసు అన్నారు. లక్ష్మయ్య కుటుంబసభ్యులను మంగళవారం ఆయన పరామర్శించారు. లక్ష్మయ్య మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని ఆవేదన చెందారు. లక్ష్మయ్యకు చదువు లేకపోయినా ప్రజల సమస్యలపై నిత్యం పని చేసేవాడని తెలిపారు. ప్రతి ఒక్కరు లక్ష్మయ్య ను ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుదాసు తెలిపారు. ఆ కుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట ఉమ్మడి కృష్ణ జిల్లా బీఎస్పీ స్టూడెంట్ పెడరేషన్ అధ్యక్షులు కె.సతీష్ పాల్గొన్నారు.

సివిల్స్ ఫలితాల్లో శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : సివిల్స్ ఫలితాల్లో శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ విద్యార్థులు 50కి పైగా ర్యాంక్ లు సాధించారు. ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచి 19 మంది అభ్యర్థులకు ర్యాంకులు వచ్చాయని అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ శరత్ చంద్ర తెలిపారు. తమ విద్యార్థి పవన్ దత్త కి 22వ ర్యాంకు మొదటి ప్రయత్నంలోనే వచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది అన్నారు అలాగే హెచ్ ఎస్ భావన కి 55వ ర్యాంకు, అర్ణవ్ కి 56వ ర్యాంక్, శ్రీ ప్రణవ్ కి 60 వ ర్యాంకు, నిధికి 110 ర్యాంకు, లక్ష్మీ సుజిత కి 311 ర్యాంకు, శ్రవణ్ కుమార్ కి 426వ ర్యాంకు, అలాగే 159, 257 వంటి పలు ర్యాంకులు వచ్చాయని తెలిపారు. గ్రామీణ నేపథ్యం నుంచి అధికంగా ర్యాంకులు సాధించారని ఆహ్లాదం వ్యక్తం చేశారు. మహిళా అభ్యర్థులకు యూపీఎస్సీ పెద్ద పీఠ వేసిందని చెప్పారు. ఇంజనీరింగ్ మెడిసిన్ మరియు ఆర్ట్స్ బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చిన విద్యార్థులకు సమానంగా ర్యాంకులు రావడం గమనించమన్నారు. ర్యాంక్స్ సాధించిన తమ విద్యార్థులను హైదరాబాద్ బ్రాంచ్ లో సన్మానిస్తూ తెలుగు వాళ్లకి ఇంకా అధికంగా ర్యాంక్స్ రావాలి, వాళ్లని ఐఏఎస్ ఐపీఎస్ ఐఆర్ఎస్ లాగా చూడాలనేది తమ లక్ష్యం అని తోట శరత్ చంద్ర తెలిపారు.

కరెంటు కోతలు నివారించాలి

విశాలాంధ్ర-వీరులపాడు : ప్రజా వ్యతిరేక విధానాలు విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ మండల తెలుగుదేశం పార్టీ అల్లూరు సబ్ స్టేషన్ వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కోతలు వలన పసిపిల్లలు, వయోవృద్ధులు, పలు అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీనివాస్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎనిమిది సార్లు పలు రకాలుగా కరెంటు బిల్లులు పెంచి 57 వేల కోట్ల రూపాయలు ఖజానాకు జమకూర్చారని అన్నారు. వెంటనే కరెంటు కోతలు నివారించి, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గంపలగూడెంలో....

మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ ఛార్జీలు, విద్యుత్ కోతలపై నిరసన కార్యక్రమాన్ని మంగళవారం తోట మూల లో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిర్వహించారు. పేదల ప్రభుత్వమని చెప్పే ముఖ్యమంత్రి సైకో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదలకు తెలియకుండా వారిపై పెనుబారని మోపుతూ పేదలను, పేదవారిగానే ఉంచుతుందని తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు చెరుకూరు. రాజేశ్వర రావు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రేగళ్ల .వీరారెడ్డి, నాయకులు ది రిశాల. వెంకట కృష్ణారావు, ఇనగంటి .బలరాం బాబు, వేముల. వెంకటేశ్వరరావు(బాలయ్య),ఇనగంటి. మధుసూదన్ రావు, ఎం . రామకృష్ణ, కాజా. రవికుమార్, దంతాల .బుచ్చి రామయ్య ,కాపూరి .బాబు, మందడపు. జానకిరామ్ జంగా .చెంచు రెడ్డి, బూరుగు. నారాయణ , తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కంచికచర్లలో....

పెరిగిన విద్యుత్ చార్జీలవల్ల రాష్ట్ర ప్రజలతో పాటు పేద మధ్య తరగతి కుటుంబాల వారు అల్లాడు తున్నార ని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు మంగళవారం వ్యాఖ్యానించారు. పెరిగిన విద్యుత్ చార్జీ లను వెంటనే తగ్గించాలనిరాష్ట్ర పార్టీ ఆదేశానుసారం కంచికచర్ల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద టిడిపి కార్యకర్తల నాయకులతో కలసి కోగంటి కొద్దిసేపు నిరసన కార్యక్రమాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోగంటి బాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం లో సమయం పాలన లేని విద్యుత్ కోతలవల్ల పేద మధ్యతరగతి కుటుంబాల వాళ్ళు పలు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. అనంతరం ఏఈ కి విద్యుత్ కోతలపైవినతి పత్రాన్ని కోగంటి, నన్నపనేని చేతుల మీదుగా ఏ ఈ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ అధ్యక్షులు నన్నపనేని లక్ష్మీనారాయణటౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకటరావు సీనియర్ పార్టీ నాయకులు గుర్రం రామకృష్ణ, గుత్త రత్నం రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అల్లడి కోటేశ్వరరావు టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు గుత్తా ఓంకార్, గూడవల్లి గణేష్, ఎండి అల్లి పాషా, మాగంటి చిన్న పుల్లారావు, మాగంటి బాబు డాక్టర్ వీరస్వామి వెలగా తిరుపతిరావు, వెలగ రామకృష్ణ, కంచె రమేష్, మందడపురామకృష్ణ, షేక్ మస్తాన్, బుడ్డి సూర్య ప్రకాష్, కుక్కల శీను, బర్రె వాసు, తేలప్రోలు రమణయ్య, మొక్కపాటి నరసింహా రావు తదితరులు పాల్గొన్నారు.

సమర్ధవంతంగా రీ సర్వే నిర్వహించాలి: జేసీ సంపత్ కుమార్

విశాలాంధ్ర-వీరులపాడు: నిబంధనలకు అనుగుణంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఎటువంటి అనుమానాలకు తావివ్వకుండా ఇవ్వకుండా రీ-సర్వే నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ అధికారులకు సూచించారు. వీరులపాడు మండలం పెద్దాపురం జయంతి గ్రామాలలో రీ-సర్వే నిర్వహిస్తున్న సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆయా గ్రామాల సచివాలయాలను మంగళవారం సందర్శించారు. అనంతరం క్షేత్రస్థాయిలో రీ-సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రవీంద్రరావు, తహసిల్దార్ ఆశయ్య, సర్వేయర్లు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి సాధించాలి

విశాలాంధ్ర-తిరువూరు: చిన్నతనం నుంచే విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ప్రావీణ్యం పొందాలని తిరువూరు గ్రేడ్ 1 శాఖ గ్రంథాలయ అధికారిణి పద్మావతి సూచించారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో మంగళవారం వేసవి ప్రత్యేక శిక్షణ తరగతుల్లో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం, తెలుగు భాషా నైపుణ్యం, గ్రామర్, స్పోకెన్ ఇంగ్లీష్, ఖోఖో క్రీడా శిక్షణ తరగతులు, కార్యక్రమాలు నిర్వహించారు. వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పద్మావతి సూచించారు. తెలుగు భాష వికాస సమితి కన్వీనర్ తోట ఉమామహేశ్వరరావు, డ్రాయింగ్ ఉపాధ్యాయుడు, హర్ష కరాటే మాస్టర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

డీటీఎఫ్ జిల్లా అధ్యక్షునిగా రామారావు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: డెమక్రటిక్ టీచర్స్ ఫ్రంట్(డీటీఎఫ్) ఉపాధ్యాయసంఘం జిల్లా అధ్యక్షునిగా విస్సన్నపేటకు చెందిన గందం రామారావు ఎన్నికయ్యారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం రాత్రి ఈ ఎన్నికను జిల్లా నాయకత్వం నిర్వహించింది. జిల్లా ప్రధాన కార్యదర్శిగా టి.అరుణ, ఉపాధ్యక్షులుగా బి.గోవిందు, కె.కృష్ణమోహన్, కెజెవి.భూషణం, కార్యదర్శులుగా డి.ఉమామహేశ్వరి, ఎల్.వెంకటేశ్వరరావు, బి.వెంకటేశ్వరరావులను సభ్యులు ఎన్నుకున్నారు. ఎస్.వి.శ్రీనివాసరావు రాష్ట్ర కౌన్సిలర్‌గా నియమితులయ్యారు. జిల్లా నాయకులు ఆర్.వరుణ్‌కుమార్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

సేవా దృక్పథంతో సేవలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్థానిక కుమ్మరిపాలెం సెంటర్‌లోని షాదిఖానాలో మంగళవారం నిర్వహించిన వాలంటీర్‌కు వందనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మేయర్ మాట్లాడుతూ అర్హులను నేరుగా గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందచేయడంలో వలంటీర్ సమర్ధవంతంగా పనిచేస్తున్నారన్నారు. ప్రతి వాలంటీర్ జాతి, మత, కుల, ప్రాంతీయ భేదాలకు తావు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూర్చాలనే ఉన్నతమైన ఆశయంతో ఏర్పాటైన ఈ వ్యవస్థకు మరింత విస్తృతమైన సేవలను అందించేందుకు ఆర్థిక ప్రోత్సాహం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరికి సేవా రత్న 188 మందికి సేవా మిత్రతో సత్కరించి ప్రశంసా పత్రాలు, శాలువాతో సత్కరించారు. ఈ కార్యాక్రమంలో కార్పొరేటర్లు డీ.నరేంద్రరాఘవ, వై.ఆంజనేయరెడ్డి, మొహమ్మద్ ఇర్ఫాన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గన్నవరంలో బాలుడి అద్యశ్యం

విశాలాంధ్ర-గన్నవరం : స్థానిక గౌడపేటకు చెందిన నాగ శివచరణ్ పదవ తరగతి పరీక్షలు, పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్షలు రాశాడు. టెన్త్‌లో ఉత్తీర్ణత సాధించక పోవడంతో మనస్థాపానికి గురై మంగళవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి స్పెషల్ క్లాసులకు హాజరై, ఇంటికి తిరిగి రాలేదు. దీంతో తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధాశ్రమంలో అన్నవితరణ

విశాలాంధ్ర-విజయవాడ(రూరల్) : 60వ డివిజన్ వాంబేకాలనిలోని మాతృదేవోభవ వృద్దుల ఆశ్రమంలో శాంతినగర్‌కు చెందిన సుబ్బారెడ్డి పుట్టిన రోజు వేడుకలను సీపీఐ 61వ డివిజన్ కార్యదర్శి కుచ్చర్లపాటి రామరాజు(రాము) అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్దుల ఆశ్రమంలో కేక్ కటింగ్, మధ్యాహ్నం అన్నవితరణ కార్య్రకమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ కమ్యూనిస్టులు ప్రజా ఉద్యమాలను చేయడమే కాకుండా, పేద ప్రజల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను కూడా చేయాలని పిలుపునిచ్చారు.అలాగే సుబ్బారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు, ఇలాంటి సేవా కార్యక్రమాన్ని నిర్వహించినందుకు అభినందనలను తెలియజేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు దుర్గా, జ్ఞానేంద్ర తదితరులు పాల్గొన్నారు.

దళిత గిరిజనుల సంక్షేమం అభివృద్ధి రక్షణపై సీఎంకు కాంగ్రెస్ పార్టీ బహిరంగ లేఖ

-ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు

విశాలాంధ్ర-విజయవాడ: దళిత గిరిజనుల సంక్షేమం అభివృద్ధి రక్షణ పై ఈ రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని వారి పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు తీవ్రంగా ఆరోపించారు. విజయవాడ ఆంధ్ర రత్న భవన్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా నవరత్నాలు కాకుండా ఎస్సీ ఎస్టీలకు రాజ్యాంగబద్ధంగా అమలు కావలసిన ప్రత్యేక సంక్షేమం అభివృద్ధి పథకాలపై ఈ ప్రభుత్వం బడ్జెట్లో కేటాయింపులు దళిత గిరిజన సాధించిన ప్రగతిపై ఈ ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి రాసిన బహిరంగ లేఖలో గిడుగు రుద్రరాజు డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా ఎస్సీ ఎస్టీలకు సంక్రమించిన ప్రత్యేక హక్కులు చట్టాల పట్ల అనుసరిస్తున్న తీరు రాజ్యాంగ విరుద్ధంగా ఉందని ఆయన మండిపడ్డారు. ఎస్సీ ఎస్టీల విషయంలో ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంబిస్తే సహించేదిలేదని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, కొరివి వినయ్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్, నగర అధ్యక్షులునరహరిశెట్టి నరసింహారావు, మదాన మోహన్ రెడ్డి, హరికుమార్ రాజు, మీసాల రాజేశ్వరరావు, కాజా మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మురుగునీరు సక్రమంగా ప్రవహించేలా చూడాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : డ్రెయిన్లలో మురుగునీరు సక్రమంగా ప్రవహించేలా చూడాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక బందరు రోడ్డులోని రాఘవయ్య పార్కు నిర్మల్ హృదయ్ భవన్ వద్ద డ్రెయినేజీ నిర్మాణాన్ని కమిషనర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రెయినేజీలో ఎటువంటి చెత్త, వ్యర్థాలు, రాళ్ళను వెయ్యకుండా చూడాలని కాంట్రాక్టర్‌ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హోమియో మందులు పంపిణీ

విశాలాంధ్ర-నందిగామ : స్థానిక మెయిన్ బజార్‌లో అయ్యప్ప సేవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రం వద్ద నాలుగు రోజుల నుండి డాక్టర్ బొందల పాటి నరసింహారావు వడదెబ్బ నివారణకు హోమియో మందులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉండుటంతో శరీరంలో నీరు లవణాల రూపంలో సోడియం, పొటాషియం, కాల్షియం, జింకు, పాస్ఫరస్ మొదలైన లవణాలు అన్నీయు బయటికి రావటం వలన నీరసించి పోతారని, అందువలన మందులు వేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సంఘం వారు హెూమియో డాక్టర్ బొందలపాటి నరసింహారావును చాలు వాతో ఘనంగా సత్కరించారు.

ఆహార పదార్ధాలు నాణ్యతతో ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు విక్రయించే ఆహారపదార్థలు అన్ని రుచికరంగా పరిశుభ్రంగా ఉంటూ నాణ్యమైన పరిణామంలో నిర్ణయించిన ధరలకే విక్రయించాలని అలా కాకుండా నిబంధలు అతిక్రమించి వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకొవడంతో పాటు న్యాయస్థానాలు ద్వారా లైసెన్స్ రద్దు చేయటం జరుగుతుందని విజయవాడ రైల్వేస్టేషన్‌లో కేటరింగ్ లైసెన్సుదారులు-విక్రయదారులను రైల్వే అధికారులు హెచ్చరించారు. రైల్వే స్టేషన్‌లోని స్టేషన్ డైరెక్టర్ల కార్యాలయంలో క్యాటరింగ్ విక్రేతలు-లైసెన్సు దారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.ఈ సమావేశానికి విచ్చేసిన డివిజన్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎండీ అలీఖాన్ మాట్లాడుతూ క్యాటరింగ్ లైసెన్సుదారులు విక్రేతలు అడ్మినిస్ట్రేషన్ సూచించిన పరిమాణం,నాణ్యత నిబంధనలను ఖచ్చితంగా పాటించాల న్నారు. అధికారులు తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారని, అధిక ఛార్జీలు వసూలు చేయడం, ప్యాడ్ లేని వస్తువులు, గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయించడం వంటివి గుర్తించినట్లయితే గరిష్ట జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు.అనుమతి లేని వారు స్టేషన్‌లో విక్రయిస్తున్న అనధికార వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే వారిని పట్టుకోవాలని ఆర్పీఎఫ్, టిక్కెట్ చెకింగ్ సిబ్బందిని ఆదేశించారు. నీటి వెండింగ్ మెషిన్ ఆపరేటర్లు ఖచ్చితమైన పరిమాణాన్ని పారవేయాలని మరియు నీటి యొక్క టిడిఎస్ పరిమితిని నిర్వహించాలని సూచించారు.కేటరింగ్ ఇన్స్పెక్టర్లను తరచుగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ప్లాట్‌ఫారమ్‌లోని విక్రేత యొక్క అన్ని విక్రేతల అనుమతుల యొక్క ఆధారాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. విజయవాడ డివిజన్ ఫుడ్ సేఫ్టీ అధికారి చంద్ర శేఖర్ మాట్లాడుతూ విక్రయ సమయంలో అవసరమైన అన్ని సామాగ్రి ధరించాలని, అపరిశుభ్రత చర్యలకు దూరంగా ఉండాలని విక్రేతలకు సూచించారు.ఈ సమావేశంలో స్టేషన్ డైరెక్టర్ పి.బి.ఎస్. ప్రసాద్, ఎమ్.ఎస్.పి.శ్రీనివాస్, ఎస్.కె.సుభాని, క్యాటరింగ్ అధికారులు పాల్గొన్నారు.